

2 లో..

**అర్హులైన వ్యక్తికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి**

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం 3 మే 2026 పేజీలు : 14

# ప్రజలకు ఇచ్చిన పథకాలను అమలు చేస్తుంది

**ఇచ్చిన హామీలతో పాటు కొత్త కొత్త పథకాలు ప్రజలకు అమలు చేస్తున్న ప్రభుత్వం**

**రాష్ట్ర రోడ్లు, భావనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ మే 02(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలే కాకుండా, ప్రజలకు చెప్పని అనేక కొత్త కొత్త పథకాలను అమలు చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భావనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన నల్గొండ నియోజకవర్గస్థాయి ...మిగతా 2లో



5 లో..



## చిట్యాల మున్సిపాలిటీ నూతన కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన గురులింగం

## హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో నగర సంకీర్తన

**చిట్యాల మే 02(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ఈనెల 5వ తేదీన సాయంత్రం గ్రీన్ గోవ్ పాఠశాలలో నిర్వహించనున్న హిందూ సమ్మేళన సమితి కార్యక్రమ ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు చిట్యాల పట్టణంలోని అన్ని వార్డుల్లో నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి కార్యక్రమాల ప్రచార కరపత్రాలను అందజేయడం జరిగింది. ఈనెల 5వ తేదీన జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ సోదరులందరికీ ఆహ్వాన పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వార్డుల్లో కోలాట భజన బృందం చే పాటలు పాడుతూ నృత్యాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి గౌరవాధ్యక్షుడు కోమటిరెడ్డి నరసింహారెడ్డి, అధ్యక్షుడు తెరటుపల్లి హనుమంతు, ప్రధాన కార్యదర్శి ఏళ్ల అనంతరెడ్డి, కార్యదర్శులు, కార్యకర్తలు, మహిళా విభాగ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



8 లో..



## నల్లగొండలో గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుండి అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముఠాను నల్గొండ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 5 కేజీల గంజాయి, రెండు బైక్‌లు, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శనివారం నల్లగొండ అడిషనల్ ఎస్పీ రమేశ్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు.

# అర్హులైన వ్యక్తికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

**భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి,**
**మహిళా కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,**
**ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**ఆలేరు మే 2 ప్రజాజ్యోతి**

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు లబ్ధి చేకూరేలా అధికారులు కృషి చేయాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,, మహిళా కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి, జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఇమిడి గార్డెన్లో ప్రజా పాలన ప్రగతి ప్రాణాలికలో భాగంగా ఆలేరు నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వల్ల తమ జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ముఖ్యంగా భావించి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగవంతం కొనసాగుతున్నాయని ప్రజల సమస్యలను త్వరగా తిన పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామాల్లో అట్టడుగు లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అంతయా లేదా అన్న అంశంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా రైతు బీమా రేషన్ కార్డులు సన్న బియ్యం పంపిణీ సన్న వడ్లకు బోనసు ఉచిత బస్సు సేవలు వంటి పథకాలు ప్రజలకు చేరుతాయా అనే విషయాన్ని సమీక్షించినట్లు పేర్కొన్నారు. మహిళలను ఆర్థికంగా బలపరిచి కోటేశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం ఐకెపి మహిళా సంఘాలకు ఎక్కువగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు ఎదుర్కొని మెలుకలు వచ్చిన సంఘటనలు చోటు చేసుకున్న ఆయన గుర్తు చేశారు. ఆ సమయంలో రైతులు దళారులకు అమ్ముకోవాల్సి వచ్చిందని ఇప్పుడు అదే ప్రభుత్వం రైతుల ధాన్యం కొనుగోలు కోసం ధర్నాలు చేయడం అని విడ్డూరమన్నారు నియోజకవర్గంలో సుమారు 15వేల రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 22,000 మందికి పైగా పిల్లల పేర్లు రేషన్ కార్డులు చేర్చినట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డు పేదవారి ఆత్మగౌరవానికి ప్రతికగా నిలుస్తుందని విద్య మరియు ఉపాధి అవకాశాలకు కూడా ఇది కీలకమని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో అందని నిధులను ఈ రెండేళ్లలో తీసుకోవచ్చామని సంక్షేమం అనేది ధనికుల కోసం కాకుండా పేదల కోసం ఉండాలని స్పష్టం చేశారు. పార్టీ బేధాలు పక్కనపెట్టి ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి అందరూ సూచనలు సలహాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మండల తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, పలు శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు, మహిళా సంఘ నాయకురాలు పాల్గొన్నారు

# ఐసిడిఎస్ సిడిపిఓగా వి.నాజీ

**మోత్కూరు, మే 2 (ప్రజా జ్యోతి):**

మోత్కూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం సిడిపిఓగా వినాజీ నియామకమయ్యారు. ఈ మేరకు మోత్కూర్ కార్యాలయంలో శనివారము బాధ్యతలను స్వీకరించారు. హయత్ నగర్ ఐసిడిఎస్ ప్రాజెక్టులో పనిచేసి బదిలీపై మోత్కూర్ కార్యాలయానికి విచ్చేశారు. ఇక్కడ పని చేసిన సిడిపిఓ జోష్న పదవీ విరమణ పొందడంతో ఇన్చార్జిగా భువనగిరి సిడిపిఓ యామిని బాధ్యతలు ఇప్పటివరకు నిర్వహించారు.



# ప్రజలకు ఇచ్చిన పథకాలను అమలు చేస్తుంది

## ఇచ్చిన హామీలతో పాటు కొత్త కొత్త పథకాలు ప్రజలకు అమలు చేస్తున్న ప్రభుత్వం

## రాష్ట్ర రోడ్లు, భావనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఇప్పటివరకు గ్రామ, మండల స్థాయిలో కార్యక్రమాలను




నిర్వహించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు మహిళలకు ఉచిత సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు ఎల్పిజి గ్యాస్, వంటి ఆరు గ్యారెంటీలను ఇచ్చి అమలు చేస్తున్నదని, అంతేకాక ఇవ్వని వాగ్దానాలు, దేశంలో ఎక్కడా లేనివిధంగా పూర్వ ప్రాథమిక విద్య నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వపరంగా మధ్యాహ్న భోజనం అందించనుందని తెలిపారు. ఉదయం రాజి జావ, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం సమయంలో అల్పాహారం కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏదైనా ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనుందని తెలిపారు. ఇది తెలంగాణలో విప్లవాత్మకమైన పథకం అని అన్నారు. ఈ పథకం కింద సంవత్సరంలో 1400 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుందని తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉచిత విద్యుత్తు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు అమలు చేయడం జరిగిందని, తిరిగి తమ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఉచిత బస్సు పథకం



కింద రెండు కోట్ల 86 లక్షలు మంది మహిళలు బస్సులలో తిరగడం జరిగిందని, ఉచిత విద్యుత్ కింద 5000 కోట్ల రూపాయలను ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. నల్గొండ పట్టణంలో రామగిరి టెంపుల్ నుండి దేవరకొండ రోడ్డు వరకు 15 కోట్ల రూపాయలతో రోడ్డును అభివృద్ధి చేస్తున్నామని, జాబ్ మేళా ద్వారా 5000 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాల అవకాశాలు కల్పించి అపాయింట్మెంట్ ఆర్డర్లు కూడా ఇస్తున్నట్లు చెప్పారు. న్యాక్ కేంద్రం ద్వారా టైలరింగ్, మెకానిక్ ఇతర ట్రేడులలో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని, ఇంకా మరిన్ని కోర్సు ప్రవేశపెడతామని తెలిపారు. మహిళలకు ఆసక్తి ఉన్నవారందరికీ ప్రత్యేకించి మిషన్ నేర్చుకున్న వారందరికీ కుట్టు మిషన్లు ఇస్తామని చెప్పారు. నల్గొండ నియోజకవర్గంలో 740 మంది ఇందిరమ్మ ఇండ్లు పొందిన లబ్ధిదారులు ఇంకా ఇండ్లు మొదలు పెట్టలేదని, ఈ నెలాఖరు నాటికి చేపట్టిన ఇంద్రమైండ్లన్నీ పూర్తి కావాలని, ఎవరైనా ఇండ్లు నిర్మించుకునేందుకు ఇష్టం లేనట్లయితే తక్షణమే రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని, అలాంటి జాబితాను సోమవారం నాటికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అలాంటి వారి స్థానంలో కొత్త లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుందని, జూన్ నుండి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు పొందేందుకు అనుమతి వస్తుందని, అందువల్ల మే చివరినాటికి





నిర్మాణం చేపట్టిన ఇండ్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇండ్లను నిర్మించడం జరుగుతున్నదని తెలిపారు. ధాన్యం కొనుగోలులో భాగంగా రైతుల చెల్లింపులకు ఎలాంటి ఇబ్బంది లేదని, ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు పంపించేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ప్రతి గ్రామం లో ట్రాక్టర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలతో దగ్గరగా ఉండేందుకు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని చెప్పారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ నియోజకవర్గ స్థాయి ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టే కార్యక్రమాలను చదివి వినిపించారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. డిప్యూటీ మేయర్ అష్రాఫ్ అలీ, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర పవార్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



# విద్యకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

### అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు

### ప్రోత్సాహకంగా సన్మానం చేసిన ఎమ్మెల్యే మందుల సామేల్



**తుంగతుర్తి, మే 2,(ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు.పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని డీఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాల్గొనీ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమని, ప్రభుత్వం కూడా విద్యార్థులకు అన్ని విధాలుగా సహకరిస్తుందని పేర్కొన్నారు. తిరుమలగిరి లో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులు చేరీ తమ విద్యను కొనసాగించాలని సూచించారు.ఈ సన్మాన కార్యక్రమంలో విద్యార్థుల కు ప్రశంసా పత్రాలు, అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హాజరై ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# పదో తరగతి మండల టాపర్లకు ఘన సన్మానం -- నగదు ప్రోత్సాహంతో అభినందనలు

**ఆత్మకూర్ (ఎం), మే 2 (ప్రజా జ్యోతి):**

2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన దిగోజు విష్ణు ప్రసాద్, యాస సుధాకర్ రెడ్డిలను గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి నగదు ప్రోత్సాహకాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించి ఉన్నత స్థానాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, గ్రామ కార్యదర్శి అంబోజు శేఖర్, వార్డు సభ్యులు లోడి శ్రీనివాస్, బూడిది శేఖర్, రాగటి మత్స్యగిరి, గడ్డం సతీష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మాజీ సర్పంచ్ యాస బుచ్చి రెడ్డి, బొబ్బలి లాల్ రెడ్డి, దిగోజు లలిత తదితరులు పాల్గొన్నారు.



# పొంచి ఉన్న ప్రమాదం

## ప్రయాణం చేయాలంటే భయం

**ఆలేరు మే 2 ప్రజాజ్యోతి**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం నుండి సికిందర్ నగర్ వెళ్లే దారిలో చిన్న వాగు నుండి ద్విచక్ర వాహనాలు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్ళవలసి వస్తుంది. నిత్యం పొలాల నుండి వచ్చే నీరు కల్వర్టు నుండి వెలుతూ పాకురు పట్టి జారుతుంది. ద్విచక్ర వానాలు నిత్యం వేలాదిగా వెళుతూ ఉంటాయి పాదాచారులు అయితే అక్కడినుండి వెళ్లాలంటే



భయపడుతున్నారు. పక్కన బాలికల సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ఉంది అక్కడికి రావాలంటే దూర ప్రాంతాల నుంచి వాహనదారులు వస్తూ ఉంటారు కొత్తవారు అయితే ఆ కల్వర్టు వద్ద జారి పడిపోతుంటారు. రోజు తిరిగేవారు అయితే సైడ్ నుండి మెల్లగా వెళ్తున్నారు. కొత్తవారు వస్తే బండి స్పీడ్ గా వచ్చిందంటే అంతే సంగతులు అలా జారి పడడంతో కొంతమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. కొందరికి అయితే కాళ్లు చేతులు విరిగిపోయాయి. తలకు కూడా తీవ్ర గాయాలు అయిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి కల్వర్టుకు రెండు మోరీలు వేసి నీళ్లు కింది నుండి వెళ్లేలా చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

### త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

### సామాజనే రెడ్డి వాహనదారుడు

ఆత్మకూరు నుండి ఆలేరుకు పెండ్లికి వెళ్తున్నాను మా గ్రామం కూరెళ్ళ మోటకొండూరు దగ్గరికి రాగానే కల్వర్టు అడ్డుగా వచ్చింది 20 స్పీడ్ తోని ద్విచక్ర వాహనం నడుపుతూ కింద పడిపోయాను. గతంలో కూడా ఈ కల్వర్టు చూశాను కానీ అప్పుడు జారలేదు ఇప్పుడు జారింది తలకు హెల్మెంటు లేకుంటే చనిపోయేవాడిని మొత్తం మీద ప్రాణాలు కాపాడుకున్నాను ఇప్పటికైనా నాకు జరిగిన నష్టం ఇతర వాహనదారులకు జరగకుండా ఉండాలంటే కల్వర్టుపై మోరీలు ఏర్పాటు చేయాలని కోరుతున్న

# పదవ తరగతి ఫలితాల్లో నల్లబండగూడెం జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ప్రభంజనం

### డివిజన్ టాపర్‌గా పిన్నం సంతోష్..

### విద్యార్థులకు గ్రామ పంచాయతీలో ఘన సన్మానం

### పాల్గొన్న సర్పంచ్ అలసకాని భవాని శరబేశ్వరరావు, రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి

**కోదాడ రూరల్, మే 02( ప్రజాజ్యోతి) :**

కోదాడ రూరల్ మండల పరిధిలోని నల్లబండగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షా ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి తమ పాఠశాల సత్తాను చాటారు. శనివారం నాడు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విజేతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ అలసకాని భవాని శరబేశ్వరరావు మరియు రూరల్ ఎస్సై సిహెచ్. గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పాఠశాలకు మరియు గ్రామానికి గొప్ప కీర్తిని తీసుకువచ్చారని కొనియాడారు. ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో పాఠశాల నుండి ఏకంగా 12 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించడం ఒక రికార్డు అని, ఇది ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదలకు నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యంగా పిన్నం సంతోష్ 572 మార్కులతో డివిజన్ స్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించారని, ఇలాంటి గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడం గర్వకారణమని సర్పంచ్, ఎస్సై ప్రశంసించారు.?అనంతరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అతిథులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.సన్మానం పొందిన వారిలో పిన్నం సంతోష్ (572), కల్వకుంట్ల ఉష (565), మామిడిశెట్టి సర్వజ్ఞ (554), సామ కీర్తి రెడ్డి (543) లు ఉన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించి ఉన్నత చదువుల్లో రాణించాలని, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఒక్కవంతుల వసంత, ఉపసర్పంచ్ ఎరమాల అరుణ శ్రీనివాస్, ఎర్రమల బెంజిమెన్, ముంద్రా రంగారావు, సీతారామయ్య, సుధాకర్, శివరామకృష్ణ, వై. రాంబాబు, కే. వెంకటేశ్వర్లు, నాగ మల్లీశ్వరి, బీ. మాధవి, రమాదేవి, రాజు, విజయలక్ష్మి, ముత్తయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే విద్యార్థుల విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయ బృందం వల్లంశెట్ల స్వప్న, నెల్లూరి మోహనరావు, ఎస్.డి. ఆసియా, రాచకొండ శైలజ, భోనగిరి పద్మావతి, పిడతల శ్రీనివాసులు, నక్కా రాజ మహేందర్, కొండగడుపుల సుభద్ర తదితరులు హాజరయ్యారు.



# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

## ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశం

## ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించను

## ప్రజల వద్దకే ప్రభుత్వం చేరే విధంగా సేవలు అందించాలి

## ప్రభుత్వం అంటే ఇంత చులకన

## పంచాయతీ కార్యదర్శులు, అధికారులు గైర్హాజరు కావడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సామెల్

**తుంగతుర్తి, మే 2,(ప్రజా జ్యోతి):**

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికను ప్రభుత్వం నిర్వహిస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని డిఆర్ ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి పాల్గొన్నారు.తొలుత రాష్ట్ర గీతం (జయ జయహే తెలంగాణ) ఆలపించిన అనంతరం స్వాగతో పన్యాసం చేసి జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి యాదగిరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశం చదివి వినిపించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ లు,వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలతో కరపత్రం రూపొందించి వాటిని ప్రజలకు అందించడంతోపాటు వివిధ శాఖల అధికారులు 99 రోజుల ప్రగతి ప్రణాళికలో చేసినటువంటి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద మరియు మధ్యతరగతి కుటుంబానికి నేరుగా చేరేలా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా సహించబోమని, అలాంటి అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజల వద్దకే ప్రభుత్వం చేరే విధంగా నియోజకవర్గ స్థాయిలోనే సేవలు అందించాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమానికి గ్రామ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు రాకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. జూన్ రెండవ తారీకు పాఠశాల పునః ప్రారంభ సమయానికి పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి



అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని డీఈఓ కు సూచించారు. తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ నుంచి ధాన్యాన్ని తుంగతుర్తి మండలం లోని వెంపటి గొట్టిపర్తి గ్రామాలకు తరలించి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులు ఆరుగాలం కష్టం చెప్పండి పండించిన పంటను దళారులు, నిర్వాహకులు కుమ్మక్కై ధాన్యాన్ని తరలించడం సరైనది కాదన్నారు. సమీక్షకు రాని కార్యదర్శులు, అధికారులు, హాస్టల్ వాటేళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారి యాదగిరి కి సూచించారు.ఈ సమావేశానికి డీఎస్పీ ప్రసన్న కుమార్,డిఈఓ అశోక్ కుమార్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేష్ కుమార్,నియోజకవర్గ పరిధిలోని, తాహసిల్దార్ లు, ఎంపీడీవోలు, సర్పంచులు, మున్సిపల్ చైర్మన్ లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, పిఎసిఎస్ చైర్మన్ లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు, తుంగతుర్తి సింగిల్ విండో మాజీ చైర్మన్ గుడిపాటి సైదులు, జిల్లా నాయకులు రేగటి రవి,వివిధ శాఖల జిల్లా అధికారులు, వీరితోపాటు అన్ని మండలాల, డివిజన్ స్థాయి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం

**ఆలేరు మే 2 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో నూతనంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను కేటాయించినందుకు శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు మండల పార్టీ అధ్యక్షుడు గంగపురం మల్లేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ నికిత మహేందర్ గౌడ్, వార్డు సభ్యులు రాష్ట్ర నాయకులు మండల నాయకులు సీనియర్ నాయకులు మహిళా సంఘాల నాయకురాలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# మల్లికార్జున రైస్ మిల్లు ఆకస్మికతనికి





**ఆలేరు మే 2 ప్రజాజ్యోతి**

ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మల్లికార్జున రైస్ మిల్లును ఆకస్మిక తనిఖీ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ రైస్ మిల్లు వద్ద పెద్ద ఎత్తున ధాన్యం లోడుల తో ఉన్న లారీలను చూసి వెంటనే ఎక్కువ మంది హమాలీలను పెట్టి రైస్ మిల్లులో నిల్వ చేయాలని వెంటనే ఆ లారీలను గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు పంపించాలని యజమానితో మాట్లాడారు. అనంతరం ఆలేరు పట్టణంలోని మార్కెట్ యార్డులో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి పెద్ద ఎత్తున వచ్చిన ధాన్యం రాశులను సందర్శించారు. అక్కడి హమాలీలతో రైతులతో మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడ ఏ రైతుకు ఇబ్బంది కలగకుండా అన్ని రకాలుగా సహాయాలు అందించాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎజాస్, మాజీ ఎంపీపీ అశోక్, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్, కౌన్సిలర్లు జూకంటి సంపత్, పస్తం ఆంజనేయులు, నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్, ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సర్క్యూట్ తో గడ్డివాము దగ్ధం .. 20 వేలు ఆస్తి నష్టం

**ఆలేరు మే 2 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామానికి చెందిన బద్దం ముత్తిరెడ్డి బావి దగ్గర విద్యుత్ సర్క్యూట్తో 300 గడ్డి కట్టలు కాలిపోయాయి. సుమారు 30 వేల రూపాయలు ఆస్తి నష్టం జరిగింది. గమనించిన స్థానికు రైతులు దగ్గర ఉన్న బోరు నుండి పైపులైన్ ద్వారా మంటలు ఆరిపారు. పది మామిడి చెట్లు కాలి బూడిద అయిపోయాయి. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. అదేవిధంగా పక్కన ఉన్నటువంటి గాదపాక కృష్ణ 50 గడ్డివాము కట్టలు మంటలో పడి కాలిపోయాయి. కృష్ణవి కూడా చింత చెట్లు మామిడి చెట్లు కాలిపోయాయి. సుమారు పదివేలు కృష్ణకు ఆస్తి నష్టం జరిగింది.ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు



# ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందాలి

## - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి



**హాలియా,మే2(ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ సక్రమంగా చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి స్పష్టం చేశారు.ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా శనివారం కేయస్ గార్డెన్స్ లో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు.సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలకు ఉచిత బస్ సౌకర్యం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు రూ.500 కే ఎల్పిజి గ్యాస్ సిలిండర్ రైతులకు రూ.6000 వేల రైతు భరోసా,సన్న వడ్లకు బోనస్,కోత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం,అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందజేస్తుందన్నారు. అంతేగాక రాబోయే కాలంలో దేశంలో ఎక్కడలేని విధంగా ప్రాథమిక విద్య నుండి ఇంటర్మీడియట్ వరకు మధ్యాహ్న భోజనం అందించనుందని తెలిపారు.ఉదయం రాగి జావా మధ్యాహ్నం భోజనం,సాయంత్రం అల్పాహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రమాదవశాత్తు కుటుంబంలో మరణిస్తే కుటుంబాన్ని ఆదుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనుందని తెలిపారు. దివ్యాంగ విద్యార్థులకు మోటార్ వాహనాలు అందజేయనున్నట్లు చెప్పారు.ప్రజా పాలన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,కమిషనర్ కే రవీందర్ రెడ్డి,కౌన్సిలర్లు మండల తహసిల్దార్లు,ఎంపీడీవోలు, సర్పంచుల ు,ఎంపీ ఓలు, కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్‌ను సన్మానించిన టీఎంఓప సభ్యులు

భువనగిరి మే 2(ప్రజాజ్యోతి)

టీఎంఓఎ(తెలంగాణ మీ సేవ ఆపరేటర్స్,అసోసియేషన్)యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సయ్యద్ జానీ అలీ,ఆధ్వర్యంలో భువనగిరి మండలం,తహశీల్దార్,జగన్ మోహన్,ప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ,మీ సేవ సెంటర్‌కు వచ్చే ప్రజలకు మీ సేవ,సర్వీసులను సత్వరంగా అందించాలన్నారు. సర్వీసు లకు సంబంధించిన సరైన డాక్యుమెంట్లు స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలని సూచించారు.అనంతరం మీ సేవ సభ్యులు అడిగిన సందేహాలను పరిష్కరించారు. ఈకార్యక్రమంలో టి,ఎం,ఓ,ఏ కోశాధికారి సజన్‌లాల్ సభ్యులు,భరత్ శ్రీశైలం రాములు,పురుషోత్తం సత్య నారాయణ,భాస్కర్ విశ్వేశ్వర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# లారీల్లో వచ్చిన ధాన్యాన్ని వేగంగా ఆన్ లోడింగ్ చేయాలి

**మోత్కూరు, మే 2 (ప్రజా జ్యోతి):**

ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన లారీల ధాన్యం లోడులను త్వరితగతిన అన్లోడింగ్ చేయాలని జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ వెంకటరెడ్డి మిల్లర్లను ఆదేశించారు. మోత్కూరు పట్టణంలోని పరమేశ్వర రైస్ ఇండస్ట్రీని శనివారం ఆకస్మికంగా అదన కలెక్టర్ సందర్శించారు. అన్లోడింగ్ జాప్యంతో రైతులపై వెయిటింగ్ చార్జి భారం పడుతుందని, త్వరితగతిన చేసేందుకు హమాలీలను పెంచుకోవాలని మిల్లర్లకు ఆయన సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ఇబ్బందులు ఎదురు కాకుండా, ఎలాంటి కొర్రీలు పెట్టకుండా ధాన్యాన్ని అన్లోడింగ్ చేసుకోవాలని మిల్లర్లను ఆయన ఆదేశించారు. జిల్లా సివిల్ సప్లై అధికారీ రోజా రమణి, డిప్యూటీ తాసిల్దార్ నర్సింగరావు, గిర్ధవార్ సుమన్, జిపిఓ జగన్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.



# చిట్యాల మున్సిపాలిటీ నూతన కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన గురులింగం

**చిట్యాల మే 02(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

చిట్యాల పురపాలక సంఘ నూతన రెగ్యులర్ కమీషనర్‌గా గురులింగం శనివారం బాధ్యతలు స్వీకరించారు. వైరా మునిసిపాలిటీ విధులు నుండి బదిలీపై చిట్యాలకు వచ్చారు. మునిసిపల్ కార్యాలయంలో ఇప్పటి వరకు బాధ్యతలు నిర్వహిస్తున్న ఇంచార్జ్ ఎ. రంజిత్ కుమార్ నుండి అధికారికంగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్పర్సన్ పందిరి గీత రమేష్ పాలక మండలితో కలిసి నూతన కమీషనర్‌కు శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కమీషనర్ మాట్లాడుతూ చిట్యాల పట్టణ



సర్వతోముఖాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మునిసిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా వంటి పౌర సేవలకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని, పాలకవర్గంతో సమన్వయం చేసుకుంటూ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు, కౌన్సిలర్లు గాలి యాదమ్మ లింగయ్య, కోనేటి ఎల్లయ్య, జరిపోతుల సత్యనారాయణ గౌడ్, దేశపాక లతా రాజేష్, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, బొబ్బల సందీపా రామిరెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కార్మికుడుకి కోటి యాబై లక్షల పరిహారం ప్రకటన

## దుఃఖ సముద్రంలో కుటుంబ సభ్యులు

**చిట్యాల మే 02 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

చిట్యాల మండలం బోగోని చెరువు గ్రామ శివారులోని నోష్ ఫార్మా ల్యాబ్స్‌లో శుక్రవారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన బోడిగ బాలకృష్ణ అనే కార్మికుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద వార్త తెలియగానే మృతుని కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల, పలు రాజకీయ పక్ష నాయకులు కంపెనీ ప్రధాన గేటు వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. కంపెనీ యాజమాన్యం భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే బాలకృష్ణ ప్రాణాలు కోల్పోయాడని ఆగ్రహం వ్యక్తం చేస్తూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఉద్రిక్త పరిస్థితుల నడుమ స్థానిక ప్రజాప్రతినిధులు పోలీసులు జోక్యం చేసుకుని యాజమాన్యంతో చర్చలు జరిపారు. సుదీర్ఘ చర్చల అనంతరం, మానవతా దృక్పథంతో మృతుని కుటుంబానికి కోటి 50 లక్షల రూపాయల భారీ పరిహారం అందించేందుకు యాజమాన్యం అంగీకరించింది. ఈ మొత్తాన్ని నిర్ణీత సమయంలో అందజేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కుటుంబానికి ఆసరాగా నిలుస్తాడనుకున్న బాలకృష్ణ విగతజీవిగా మారడంతో ఆయన భార్యాపిల్లలు, తల్లిదండ్రులు దుఃఖసముద్రంలో మునిగిపోయారు. చిన్నకాపర్తి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. యాజమాన్యం పరిహారం ప్రకటించినప్పటికీ,చేతికి అందొచ్చిన కొడుకును కోల్పోవడంతో తల్లిదండ్రులు జీవిత భాగస్వామి భర్తను కోల్పోవడంతో భార్య ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరుపుతున్నారు.



# నోష్ ల్యాబ్స్ ప్రమాదం లో చనిపోయిన వ్యక్తి యాజమాన్యం చేసిన పచ్చి హత్యే

**సిపిఐ జాతీయ కార్యదర్శి**
**డాక్టర్ కె. నారాయణ**
**కార్మికులకు లేని రక్షణ కవచాలు**
**మృతుల కుటుంబాలకు రూ. కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి**
**యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టి, వెంటనే అరెస్ట్ చేయాలి**
**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**చిట్యాల మే 02(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

చిట్యాల మండలం బొంగొనిచెరువు గ్రామ పరిధిలోని నోష్ ల్యాబ్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలి జరిగిన ప్రమాదం ముమ్మాటికీ యాజమాన్యం చేసిన హత్యేనని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన ప్రమాద స్థలాన్ని పరిశీలించి, అక్కడ ఉన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, పరిశ్రమ యాజమాన్యం ప్రభుత్వ అధికారుల తీరుపై నిప్పులు చెరిగారు. రియాక్టర్ల వద్ద పనిచేసే కార్మికులకు కనీసం రక్షణ కవచాలు లేవని, ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలు కాపాడుకునే కనీస సౌకర్యాలు కల్పించకుండా కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని మండిపడ్డారు. ఇది ప్రమాదం కాదని, యాజమాన్యం చేసిన పచ్చి హత్య అని ఆయన అభివర్ణించారు. ప్రభుత్వంలోని లేబర్ డిపార్ట్‌మెంట్, ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్లు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కేవలం మామూళ్ల కోసమే పనిచేస్తున్నారని ఆరోపించారు. గతంలోనూ ఇక్కడ ప్రమాదాలు జరిగినా, తనిఖీల పేరుతో వచ్చి ముడుపులు తీసుకుని వెళ్తున్నారే తప్ప కార్మికుల భద్రతను పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని,





గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేవలం నోటీసులతో సరిపెట్టకుండా, నిబంధనలు ఉల్లంఘించిన నోష్ ల్యాబ్స్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ముందుగా సంఘటన స్థలాన్ని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సందర్శించి బాధితులకు తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. కంపెనీలో ఇలాంటి సంఘటనలు పునరావృత్తమవుతున్నాయి కాబట్టి అధికారులు కంపెనీపై పూర్తి విచారణ చేసి ఇలాంటి సంఘటనలు జరగకుండా యజమాన్యానికి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ నాయకులు లోడంగి శ్రవణ్ ఎండి అక్బర్ ఎస్కే షరీఫ్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి.కౌన్సిలర్ వంగూరి గోపి

**కోదాడ టౌన్, మే 02( ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని తమ్మర మూడవ వార్డులో గల ప్రభుత్వ



పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని అ వార్డు కౌన్సిలర్ వంగూరి గోపి జిల్లా కలెక్టర్‌ను కోరారు. శనివారం కోదాడ పట్టణంలో జరిగిన ఒక అధికారిక కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను, పాఠశాల భద్రత కొరకు ప్రహరీ గోడ నిర్మాణం మరియు వంటగది నిర్మాణ ఆవశ్యకతను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ?కౌన్సిలర్ విజ్ఞప్తిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. విద్యార్థుల సంక్షేమం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే వంటగది మరియు ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని తెలిపారు.

# ఎండ వేళ పాదాచారులకు చల్లని మజ్జిగ పంపిణీ

**కోదాడ టౌన్, మే 02 (ప్రజా జ్యోతి):**

వేసవి ఎండల తీవ్రతతో అల్లాడుతున్న పాదాచారుల దాహార్తిని తీర్చేందుకు కోదాడ పట్టణంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్ చౌక్ చౌరస్తాలో స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రం వద్ద ఈ సేవలు అందించారు. కోదాడ స్టార్ హెల్త్ సీనియర్ సేల్స్ మేనేజర్ చల్లా శ్రీనివాసరావు, రమాదేవి దంపతుల మనవడు చలువాది అగస్త్య జన్మించి వంద రోజులు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ వేసవి తాపంలో రోడ్డుపై వెళ్లే బాటసారులు, పాదాచారులు మజ్జిగ తాగి



ఉపశమనం పొందారు. ఈ సందర్భంగా చల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్నారి అగస్త్య నూరవ రోజు వేడుకను ఇలాంటి సామాజిక సేవతో జరుపుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ భారతి ట్రస్ట్ యాద సుధాకర్,సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

**నార్కట్ పల్లి, మే 2( ప్రజా జ్యోతి**

):పట్టణ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరయ్యారు . దేవాలయ ప్రదాన పూజారి జానకిరామ శర్మ, వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ..భక్తులందరూ భగవంతునిపై నమ్మకంతో ఆధ్యాత్మిక సేవలో ముందుండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ధ్వజస్తంభ దాత యాద వెంకన్న ధర్మపతి సునీత, నార్కట్ పల్లి మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, పసునూరి శ్రీనివాస్, దోసపాటి విష్ణు మూర్తి, పుల్లెంల మహేష్, దుబ్బాక శ్రీధర్, పుల్లెంల మహేష్, పుల్లెంల వెంకట్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్‌గా వేంకటేశ్వర నాయక్ బాధ్యతలు

**- పట్టణాభివృద్ధికి ప్రాధాన్యం... చైర్‌పర్సన్ పావనితో భేటీ**

చౌటుప్పల్, మే 2 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా వేంకటేశ్వర నాయక్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, స్థానిక నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం చైర్‌పర్సన్ మోగదాల



పావని రమేష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పట్టణ పరిస్థితులు, పారిశుధ్య నిర్వహణ, కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించిన కమిషనర్, మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, పట్టణాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులకు మంచి రోజులు రానున్నాయి

## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించినందుకు సీఎం మంత్రులకు కృతజ్ఞతలు

### తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం డి అక్బర్ అలీ

**సంస్థాన్ నారాయణపురం,**

మే 02, (ప్రజాజ్యోతి) : ఆర్టీసీ కార్మికుల సమస్యలను







పరిష్కరిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు బట్టి విక్రమార్క తో కూడిన మంత్రుల బృందానికి తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్ అలీ కృతజ్ఞతలు తెలిపారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఎండి అక్బర్ అలీ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల మధ్య జరిగిన చర్చల్లో పాల్గొన్నారు. అనంతరం మే డే సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో జరిపిన చర్చల్లోనూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించడానికి ముందుకు వచ్చిందని తెలిపారు. ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వం ముందు ఉంచిన దాదాపు అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రధానంగా ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయడానికి అధికారుల కమిటీని ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. గత ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని, పైగా కార్మికులను యూనియన్లను వేధింపులకు గురి చేశారని వివరించారు. ఆర్టీసీ యూనియన్లనే లేకుండా చేయాలని చూశారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా ఉన్నారని అక్బర్ అలీ తెలిపారు. ప్రభుత్వం తో జరిగిన చర్చలు ఫలవంతం కావడంతో మంత్రుల బృందానికి స్వీట్లు తినిపించారు. ముఖ్యమంత్రితో జరిగిన చర్చ అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి సన్మానించారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నడిగూడెం, మే 2, ప్రజా జ్యోతి:**

మండలంలోని తెల్లబెల్లి ఉన్నత పాఠశాలలో 1997-98 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము శనివారం ఘనంగా నిర్వహించారు. చదువు చెప్పిన గురువులు కోటయ్య, విజయరాణి, నరసింహారావు, శేషగిరిరావు, లక్ష్మీనరసింహాచార్యులను ఈ సందర్భంగా పట్టు శాలువలతో సన్మానించారు. తమ శిష్యులు ఉన్నత స్థానాలకు చేరుకోవడం సంతోషంగా ఉందన్నారు. గురువుల విద్యా బోధన, ప్రోత్సాహము, సహకారంతో జీవితంలో రాణించామని పూర్వ విద్యార్థులు అన్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అంజి, అనిల్, నవీన్, చంద్రారెడ్డి, ఎకలాస్కాన్ పేట, తండా సర్పంచులు దొడ్డి నరసింహారావు, ధారావత్ వరలక్ష్మి వెంకటరమణ, కోదండ రామాపురం సర్పంచ్ బొబ్బిలి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముగ్గురు సర్పంచులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

# చౌటుప్పల్‌లో 4 నుంచి 'ప్రజావాణి'

### డివిజన్ స్థాయిలో వినతుల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

### సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయం: ఆర్డీఓ శేఖర్ రెడ్డి

**చౌటుప్పల్, మే 2 ( ప్రజా జ్యోతి )**

ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం కల్పించడమే 'ప్రజావాణి' కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 4వ తేదీ సోమవారం నుంచి చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణిని ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇకపై ప్రతి సోమవారం ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. భూ వివాదాలు, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఆసరా పెన్షన్లలో తలెత్తుతున్న సాంకేతిక ఇబ్బందులు వంటి అంశాలపై ప్రజలు నేరుగా వచ్చి వినతులు అందజేయవచ్చని ఆర్డీఓ సూచించారు. స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, సంబంధిత




శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు తీసుకుంటామన్నారు . చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, వలిగొండ, పోచంపల్లి, మరియు రామన్నపేట మండలాల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి వెళ్లే పని లేకుండా, స్థానికంగానే చౌటుప్పల్‌లోని ఎంపీడీఓ కార్యాలయ మీటింగ్ హాల్‌లో దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని డివిజన్ వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రేమికురాలిని బ్లాక్ మెయిల్ చేసి రెచ్చగొట్టినందుకే హత్య చేసిన నానీ.

**రాజాపేట, మే 2 (ప్రజా జ్యోతి )**

జిడ్డు నాని ప్రేమికురాలిని తాళ్లపల్లి మధు అనే వ్యక్తి బ్లాక్మెయిల్ చేసి రెచ్చగొట్టినందుకే మధును జిడ్డు నాని హత్య చేసినట్లు డి.ఎస్.పి శ్రీనివాస్ నాయుడు తెలిపారు. పూర్తి విచారణ అనంతరం ఆయన సీఐ భాస్కర్ ఎస్సై లింగారెడ్డిలతో కలిపి మీడియా సమావేశం శనివారం నిర్వహించారు. హత్యకు కారణాలను వివరించారు. తాళ్లపల్లి మధు అతను తన తల్లి తండ్రులతో మౌలాలి, హైదరాబాద్ లో నివాసం ఉంటూ అప్పుడప్పుడు రాజపేట కి వస్తుండేవారని, కాగా మధు కి చాలా కాలం గా అతని ఇంటి దగ్గర గల జిడ్డి నాని అలియాస్ వెంకటేష్ తో పరిచయం అయ్యి ఇద్దరు కలసి తిరిగేవారు. కలిసి పెయింటింగ్ పనికి వెళ్ళేవారు. నాని మరొక అమ్మాయి ఇద్దరు ప్రేమించుకుంటున్నారు. తాళ్లపల్లి మధు నాని ప్రేమిస్తున్న అమ్మాయికి ఫోన్ చేసి ఇష్టం వచ్చినట్లు గా మాట్లాడాడు అని ఆ అమ్మాయి నాని కి చెప్పగా ఎలాగైనా మధు ని అడగాలని నాని మధుకి ఫోన్ చేసి రాజాపేట లో పెయింటింగ్ పని ఉన్నదని చెప్పి మధు ను రాజాపేట కి రమ్మని చెప్పగా, మూడు రోజుల క్రితం మధు రాజాపేట కి వచ్చాడు. గురువారం రోజున రాత్రి మధు, నాని ఇద్దరు కలసి మద్యం త్రాగుతున్నపుడు తన లవర్ కి ఎందుకు ఫోన్ చేశావ్ అని నాని అడుగగా మద్యం మత్తులో ఇష్టం వచ్చినట్లు మధు మాట్లాడగా ఇద్దరు గొడవపడినారు. మధు నాని ని బాటిల్ తో కొట్టినాడు . ఈ విషయాన్ని మధు మనస్సు పెట్టుకొని ఏమైనా చేయకపోతే వాడే నన్ను ఏదోరోజు చంపుతాడు అని అనుకుని అతన్ని ఎలాగైనా



చంపాలని అనుకొని 1వ, తేదీ మద్యాహన్నశీ 1:40 గంటలకు మధు వాళ్ళ ఇంటికి నాని వెళ్లగా అక్కడ మధు తో పాటు అతని పెద్దమ్మ కొడుకు మహేష్, అతని ఫ్రెండ్ యోగేశ్వర్ కలిసి భోజనం చేస్తుండగా, మధు నానిని చూసిన మధు , ఎందుకురా మళ్ళీ నా దగ్గరికి వచ్చినవు, అంటూ అని రెచ్చగొట్టేలా మాట్లాడే సరికి, నాని కి విపరీతమైన కోపం వచ్చింది. అదే కసిలో మధు వాళ్ళ ఇంటి ముందు మూలకున్న ఇనుప పార కనిపించగా, దాన్ని అందుకుని మధు తలపై రెండు మూడు దెబ్బలు గట్టిగా కొట్టి హత్య చేసినాడు. ఈ విషయం పై హత్య నేరం, ఎస్సీ / ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి విచారణ అనతరం నిందితుని శనివారం అదుపు లోని కి తీసుకొని కోర్టు కు తరలించగా కోర్ట్ ముద్దాయి నాని ని రిమాండ్ విధించారు . ఈ కేసు ను డీ. ఎస్. పి శ్రీనివాస్ నాయుడు దర్యాప్తు చేస్తున్నారు.



# నల్లగొండలో గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

## 5 కేజీల గంజాయి, రెండు బైక్‌లు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం..

## వివరాలు వెల్లడించిన అడిషనల్ ఎస్పీ రమేశ్

**నల్గొండ మే 02 (ప్రజా జ్యోతి)**

ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుండి అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముఠాను నల్గొండ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 5 కేజీల గంజాయి, రెండు బైక్‌లు, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శనివారం నల్లగొండ అడిషనల్ ఎస్పీ రమేశ్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా నల్గొండ టూ టౌన్ ఎస్సై వై. సైదులు తన సిబ్బంది రాజు, బాలకోటి, షకిల్ లతో కలసి నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్‌లో గల ఉడిపి హోటల్ పరిసర ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు, త్రాగడం చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం మధ్యాహ్నం 3.00 గంటల సమయంలో ఉడిపి హోటల్, దుర్గా వైన్స్ మధ్య వీదిలో తనిఖీలు చేపట్టినట్లు ఏ ఎస్పి రమేష్ తెలిపారు. అటుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలపై ఐదుగురు వ్యక్తులు అక్కడ నిలబడి మాట్లాడుతూ.. పోలీసులను చూపి పారిపోయేందుకు ప్రయత్నించడంతో వారిని పట్టుకోగా గంజాయి విక్రయాలు వెలుగులోకి వచ్చినట్లు చెప్పారు. వారి వివరాలు ఇలాఉన్నాయి. నిందితులను నల్లగొండ పట్టణానికి చెందిన కోరేపల్లి అభినవ్, రాములబండకు చెందిన సింగపంగా రాకేశ్ రాఖీ, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన మల్లె మోహన్ కృష్ణ, ధరావత్ రాజేశ్, నల్లగొండలోని ఆర్టీసి కాలనీకి చెందిన బత్తుల శివ సాయి బొబోలుగా గుర్తించినట్లు వెల్లడించారు. వీరితో పాటు అక్రమ రవాణాలో పాలుపంచుకున్న కస్పారాజు నాగరాజు, గంటెకంపు మధు కుమార్, జూలకంటి విష్ణు వర్ధన్, సంపత్ కుమార్, సుశాంత్ దేడ్లి, మనుకర్లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరు 5







కేజీల గంజాయిని కొత్తగూడెంకు చెందిన ఇద్దరికి, నల్లగొండ పట్టణానికి చెందిన మరొకరి అమ్ముతుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ శివరాంరెడ్డి, టూటౌన్ సీఐ రాఘవరావు,ఎస్సై వై. సైదులు, హెడ్ కానిస్టేబుల్ పి.రాజు, కానిస్టేబుల్ బాలకోటి, ఎండీ షకీల్, సతీష్ లను జిల్లా ఎస్పి అభినందించారు.

# వరికీ బోనస్ ఇవ్వాలని తహసీల్దార్ అఫీస్ ముందు బిజెపి ఆధ్వర్యంలో ధర్నా

రాజాపేట, మే 2 (ప్రజా జ్యోతి )రాజపేట భారతీయ జనతా పార్టి మండల శాఖ ఆధ్వర్యము లో శనివారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మేకల రమేష్ సీనియర్ నాయకులు



దాచేపల్లి శ్రీనివాస్ లు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ఓడ్ల గింజ కేంద్ర ప్రభుత్వం కొనడానికి సిద్ధంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు 500 బోనస్ ఇస్తానని హామీ ఇచ్చి కేవలం సన్న వడ్లకే ఇస్తనని మాట మార్చిందన్నారు. రైతు బందు కూడ ఇవ్వడం లేదని, రైతులు దళారుల వద్ద 5రూపాయలు వడ్డీకి తెచ్చి పండించిన పంటను ఐకెపి కేంద్రంలో విక్రయించడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని అమ్ముకోవడంకి ఐకేపీ కేంద్రానికి తీసుకొస్తే కొర్రీలు పెట్టడంతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని వెంటనే చర్యలు తీసుకోకపొతే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తూ ఆర్. ఐ. నర్సిములు ద్వారా తహసీల్దార్ వల్లపు ప్రదీప్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం. పి. టి.సి. దాచేపల్లి రాజు, కుమ్మరి లక్ష్మణ్, మెండు భగవాన్ రెడ్డి, సాధన బోయిన శంకర్, బూర్గు శేఖర్ రెడ్డి, అంకతి భాస్కర్, బొంగొని నరసింహులు,బెడిద కృష్ణ, చిగుళ్ల బీరయ్య,ఐరేణి శ్రీధర్, రేగొండ మాదవులు, పారుపల్లి సంజీవ రెడ్డి, సంగెమ్ వేణు,దిడ్డి సత్తయ్య,ఎం డి కాజ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి

**నల్గొండ మే 02(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి అన్నారు. ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ విషయమై శనివారం ఆయన తన చాంబర్లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. మే/జూన్ 2026లో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను తెలియజేస్తూ పరీక్షలను సక్రమంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు కృషి చేయాలన్నారు. ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 13 నుండి 21 వరకు మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, 2 వ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5:30 వరకు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు జనరల్ ఫస్ట్ ఇయర్ 4913 మంది, ఒకేషనల్ ఫస్ట్ ఇయర్ 1133 మంది, సెకండ్ ఇయర్ జనరల్ 3414, ఒకేషనల్ 618, మొత్తం 10,078 మందివిద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, ఇందుకోసం 29 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని, తప్పనిసరి హాల్ టికెట్ తీసుకొని రావాలని తెలిపారు. పరీక్షల నిర్వహణలో పోలీస్, ఆర్టీసీ,



మెడికల్, ఎలక్ట్రిసిటీ, విద్యాశాఖ, డీఐఈఓ వంటి అన్ని శాఖలు వారికి కేటాయించిన




విధులను తు. చ తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, వైద్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ సదుపాయాలు, హెల్త్ వర్కర్లు, ఆయా వర్కర్లు సిద్ధంగా ఉండాలని, విద్యార్థులకు ఓ ఆర్ యస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని, పరీక్ష సమయాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలని, తాగునీరు, ఫ్యాన్లు వంటి ప్రాథమిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ సమావేశానికి ఏఎస్పీ రమేష్, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి దశ్రు నాయక్, ఆర్టీసీ అధికారి ప్రభాకర్, ప్రిన్సిపల్ శ్రీదేవి, ప్రిన్సిపల్ శోభ, సంబంధిత అధికారులు హాజరయ్యారు.

# పాముకుంట లో వైద్య శిబిరం ప్రారంభిస్తున్న సర్పంచ్ రంగ నరేష్

**రాజాపేట, మే 2( ప్రజా జ్యోతి )**

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు రంగ నరేష్ అన్నారు. శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా పాముకుంట గ్రామం లో వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ రంగ నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్త్ క్యాంప్ లను అందరూసద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. ఇలాంటి కార్యక్రమం వలన అందరికీ వైద్యం అందుతుందని పేర్కొన్నారు. బిపి,షుగర్,క్యాన్సర్,టీబీ పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా 149 మందికి టీబి స్క్రీనింగ్ చేశారు అందులో 111మందికి ఛాతి ఎక్సరే తీశారు. ఈ కార్యక్రమం లో మండలవైద్యధికారి డాక్టర్ మోసెస్ రాజ్, హెల్త్ ఎక్స్టెంషన్ ఆఫీసర్ భీకు నాయక్, సూపెరవైసర్ విజయలక్ష్మి, చైతన్య, ఉషారాణి,హెల్త్ అసిస్టెంట్లు ఉపేందర్, సులోచన జిల్లా టీబి సూపెర్వైసోర్ జ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ నటేష్, ఎక్సరే టెక్నీషియన్ ఉమేష్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# బైపాస్ రోడ్డు నిర్మాణం రాజకీయ పార్టీ నాయకుల ఖజానా నింపడానికే..

## బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిపాలకూరి రవి గౌడ్

**నల్గొండ టౌన్ మే 2,**

(ప్రజా జ్యోతి): నల్గొండ బైపాస్ రోడ్డు నిర్మాణం వలన రియల్ ఎస్టేట్ చేస్తున్న రాజకీయ నాయకులకు పెద్ద మొత్తంలో లాభం చేకూరుతుంది. తప్ప చుట్టూ ఉన్న గ్రామాల్లోని ప్రజలకు ఏ మాత్రం ఉపయోగం లేదని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిపాలకూరి రవి గౌడ్ ఆరో పించారు. శనివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చెరువులను ధ్వంసం చేయడం వలన భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులకు శాపంగా మారనుందన్నారు. భూమికి ఉపరితలం పైన ఉండాల్సిన చెరువులను అక్రమంగా మట్టి తరలించడం వలన నీరు పాతాళంలోకి వెళ్లిపోయాయిని తెలిపారు. వర్షాకాలంలో చెరువులోకి చేరినటువంటి నీరు వ్యవసాయ బావులకు, బోర్లకు అందకుండా సుమారు 300 నుండి 400 ఫీట్ల లోతుకు నీరు అడుగంటిపోయే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈరోజు ఈ విషయం ఎవరికి అర్థం కాకపోవచ్చు ఈ విధంగా చెరువులను ధ్వంసం చేయడం వలన రెండు మూడు సంవత్సరాలల్లో బైపాస్ చుట్టూ ఉన్న 10 గ్రామాల ప్రజలు తీవ్రమైన నీటి ఎద్దడికి గురవుతారని ఆవేదన చేశారు. కేవలం రాజకీయ పార్టీ నాయకుల ఖజానా నింపడానికే నలగొండ బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టారని అన్నారు.



# అధికారులపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆగ్రహం

**ఆలేరు మే 2 ప్రజాజ్యోతి:**

గ్రామాలలో శానిటేషన్ విషయంపై పోలీస్ శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలు నిజాలు మాట్లాడాలని వైద్య అధికారులు గ్రామాలలో చేస్తున్న సర్వే నిజాయితీగా చేయాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలలో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించి ఈ సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు చాలా పెండింగ్ లో ఉన్నాయన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులను అడుగుతున్న సమయంలో ఒక్కసారిగా కాంగ్రెస్ కార్యకర్తలు వారిపై గొడవకు దిగారు. ఇక్కడ మాట్లాడవలసింది పార్టీలు కాదని ప్రజల సమస్యలు తెలుసుకుని మాట్లాడాలని సమాధానం ఇచ్చారు. పోలీస్ శాఖ వారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గొడవ సద్దిపుచ్చేందుకు చూశారు.

# రన్ టీ షర్ట్ ఆవిష్కరణ

**నల్గొండ మే 2**

(ప్రజా జ్యోతి): సొసైయటీ ఫర్ తెలంగాణ ప్రోమో రన్ టీ షర్ట్స్ మరియు లోగో లను శనివారం అవంతిక తెలంగాణ ప్రోమో రన్ స్పాన్సర్ ఆరోగ్య హాస్పిటల్ లో ఆవిష్కరించారు. ఈ




కార్యక్రమములో ప్రోమో రన్ స్పాన్సర్ ఆరోగ్య హాస్పిటల్ ఎండీ డాక్టర్ రమేష్ ఐ ఎమ్ ఏ అధ్యక్షులు,ఆరోగ్య హాస్పిటల్ ఛైర్మెన్ లాలు మరియు సొసైయటీ రన్ ఫర్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మగ్గరి శ్రీనివాస్, మెంబెర్ సంకోజు రాఘువ, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బండారు ప్రసాద్, ఐ ఎమ్ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. పుల్లా రావు పాల్గొన్నారు.

# ఘోర్ బంజారా ఫౌండేషన్ ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ

**మఠంపల్లి మే 02(ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండలంలోని కాల్వపల్లి తండాలో కొంత మంది మిత్రులు కలిసి ప్రారంభించిన ఘోర్ బంజారా ఫౌండేషన్ ద్వారా ప్రతి నెలా నిరుపేద కుటుంబానికి కొంత డబ్బులు ఆర్థిక సహాయం చేయాలనే సంకల్పంతో 2026 మార్చి నెలలో ఈ ఫౌండేషన్ స్థాపించి మొదటి నెల ఫౌండేషన్ నుంచి ఉమ్మడి కొత్త తండాలో ఉన్న శ్రీ




ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధికి ఇచ్చారు. ఏప్రిల్ నెలకు సంబంధించిన సరుకులను నిరుపేద కుటుంబం అయినా బానోతు జాను కుటుంబానికి శనివారం 2,000 రూపాయలు విలువైన నిత్యావసరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు బాబా,వార్డు సభ్యులు మాలోతు లచ్చిరామ్ నాయక్, గ్రామ పెద్దలు,ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రకు వెళ్తున్న రెవిన్యూ ఇన్స్పెక్టర్,కు ఘన సన్మానం

**భువనగిరి,మే 2**

(ప్రజాజ్యోతి)హజ్,యాత్రకు వెళుతున్న భువనగిరి, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సైదా ను శాలు వాతో, సత్కరించి స్వీట్ అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ 27,వ,వార్డు మాజీ కౌన్సిలర్ ఎండీ సలావోద్దీన్ పెద్దలు,వసీ భాయ్,బి ఆర్ ఎస్ పార్టీ పార్టీ భువనగిరి పట్టణ నాయకులు ఎండీ నాజీమ్ ఎండీ సల్మాన్, మినాజ్ రెహాన్ ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతు పవిత్ర హజ్ యాత్రకు,వెళ్లడం అనేది భగవంతుడు అందరికి అవకాశం,ఇవ్వలేదని కోట్ల రూపాయలు పెట్టుకొని కూర్చున్న పిలుపు రాదని అన్నారు. అటువంటి ది హజ్ యాత్ర కు వెళ్లడం అనేది చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. అలాగే భువనగిరి పట్టణ ప్రజలు చల్లగా ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించాలని క్షేమంగా వెళ్లి హజ్ యాత్ర పూర్తి చేసుకొని రావాలని అల్లాహ్ ను మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందని అన్నారు.



